నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 33/11కేవీ మల్లాపూర్ నోమా సబ్ స్టేషన్, 11కేవీ అశోక్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నెహ్రూనగర్, అశోక్‌నగర్, హెచ్‌సీఎల్ కేబుల్, మర్రిగూడ ఏరియాలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ తెలిపారు. 11 కేవీ భవానీనగర్ ఫీడర్ పరిధిలో 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భవానీ నగర్, కేఎల్‌రెడ్డినగర్, హెచ్‌సీఎల్‌నగర్, మల్లాపూర్ విలేజ్, ఎస్వీనగర్, మై ఫ్లవర్‌పార్క్, మల్లాపూర్ మజీద్, పఠాన్‌బస్తీ తదితర ప్రాంతాల్లో విద్యుత సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కస్తూరిబానగర్‌లో నూతనంగా నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించారు. వెంకన్న, మురుగేష్, భాగ్యానంద్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రిపేర్‌కు వెళ్లి..

యువకుడి అదృశ్యం



వెంకటరమణ

మేడిపల్లి: సెల్‌ఫోన్ రిపేర్ చేయించుకుని వస్తానని ఇంటినుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిన వివరాల ప్రకారం.. మేడిపల్లి అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న దొంతి వెంకటేష్ కుమారుడు వెంకటరమణ (19) గతనెల 24న తన సెల్‌ఫోన్ రిపేర్ చేయించుకుని వస్తానని బయటకు వెళ్లి, తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం తెలిసిన వారివద్ద, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో గురువారం కుటుంబసభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంపెనీ ఆర్డర్స్ పేరుతో అవకతవకలు !

ఇద్దరు వ్యక్తుల రిమాండ్

మల్లాపూర్: నాచారంలోని నియాన్ మెటల్ క్రాఫ్ట్స్ కంపెనీలో పనిచేసే ఇద్దరు వ్యక్తులు మరో కంపెనీ పెట్టి నియోన్ మెటల్ క్రాఫ్ట్స్ కంపెనీ పేరుతో నకిలీ ఇన్వాయిస్‌లు తయారు చేసి ఆక్రమంగా రూ.35 లక్షల అవకతవకలు చేసిన ఇద్దరిని నాచారం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్సై వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నాచారం నియాన్ మెటల్ క్రాఫ్ట్స్ కంపెనీలో ఎంఎస్ఎస్ భూషన్‌రెడ్డి (55) ఆపరేషన్ మేనేజర్, ధరావత్ శ్రీనివాస్ (38) అకౌంటెంట్‌గా పనిచేసేవారు. అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆదినాథ్ ఇండస్ట్రీస్ అనే పేరుతో కంపెనీని స్థాపించారు. నియోన్ మెటల్ కంపెనీ పేరుతో నకిలీ సేల్ ఇన్వాయిస్‌లు, వర్క్ ఆర్డర్స్ తయారు చేసి దాదాపు రూ.35 లక్షల నియోన్ కంపెనీ అకౌంట్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. వర్క్ ఆర్డర్స్ పేరుతో కోట్లాది రూ.లు దుర్వినియోగం చేశారని నియోజన్ కంపెనీ యాజమని ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్ట్ చేసి, గురువారం రిమాండ్‌కు తరలించారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



వ్యక్తి మృతదేహం

మల్లాపూర్: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది, ఎస్సై మైబెల్లి తెలిపిన వివరాల ప్రకారం.. నాచారం బాబా ప్యాలెస్ ఫంక్షన్‌హాల్ దగ్గర మే 30న 35 ఏళ్లున్న గుర్తు తెలియని వ్యక్తి పడిపోయాడు. చికిత్స నిమిత్తం 108లో గాంధీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంబంధీకులు ఉంటే నాచారం పోలీసులను సంప్రదించాలని కోరారు.

జిమ్‌ను ప్రారంభించాలని..

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు వినతి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని సీపీడీఎల్ బిల్డింగ్‌లో ఉన్న జిమ్‌ను ప్రారంభించి అందరికీ ఉపయోగపడేలా చూడాలని, నాచారం వాసులు గురువారం కాప్రా సర్కిల్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేందర్‌కు వినతిపత్రం అందజేశారు.

యాక్షన్ ప్లాన్ సిద్ధం !

- చురుగ్గా జరుగుతున్న నాలా డీసిల్టింగ్ పనులు
- ప్రత్యేక బృందాల ఏర్పాటు

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. సర్కిల్ పరిధిలో నేరెడ్‌మెట్, వినాయకనగర్, మౌలాలి, మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్, గౌతంనగర్ డివిజన్లు ఉన్నాయి. ఈ ఏడాది నాలాల్లో పూడిక తీసేందుకు 7 బృందాలను ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పనిచేయడం కోసం 7 టీమ్స్‌ను 7 వాహనాలతో ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టీమ్‌లో 9 మంది కార్మికులు పనిచేయడానికి అవకాశం కల్పించారు.

రోజూ 3 షిఫ్టులుగా విభజన..

ప్రతిరోజూ 3 షిఫ్ట్‌లుగా విభజించి ఒక్కొక్క టీమ్‌ను నుంచి ముగ్గురు సిద్ధంగా ఉంటారు. నాలాల్లో పూడికతీయడానికి సుమారు రూ 50.25 లక్షలు, అత్యవసర టీమ్స్, ఇతర అవసరాల కోసం రూ.123.22 లక్షలు ఖర్చు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సర్కిల్ పరిధిలో సుమారు 43.2 కిమీ నాలా పరిధిలో దాదాపు 70 శాతం మేర పనులు పూర్తయ్యాయి. ఇంకా కొన్నిచోట్ల పనులు చురుగ్గా జరుగుతున్నాయి.



పీవీఎన్ కాలనీలో బాక్స్‌డ్రెన్‌లో పూడిక తీస్తున్న సిబ్బంది

ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాం..



మల్కాజిగిరి సర్కిల్‌లో వర్షాకాలంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సర్వం సిద్ధంగా ఉన్నాం. ప్రత్యేక టీమ్స్, ప్రత్యేక వాహనాలు సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. 6 డివిజన్లలో ఏఈ, డీఈ స్థాయి అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తారు. ఇప్పటికే నాలాలపూడిక తీసే పనులు దాదాపుగా పూర్తయ్యాయి. అనేక కాలనీల్లో బాక్స్ డ్రైన్ల నిర్మాణం పూర్తికావడంతో గతంలో కన్నా వరద ముంపు తీవ్రత చాలా తక్కువగా ఉండే అవకాశం ఉంది.

– ఈఈ ఆర్. లక్ష్మణ్

దశాబ్దపు సమస్యకు పరిష్కారం

- ఆర్‌యూబీ నిర్మాణ స్థల పరిశీలన
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్: గౌతంనగర్ ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కలిగించేందుకు గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం రైల్వే, జీహెచ్‌ఎంసీ, జలమండలి, ప్రాజెక్టు అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్‌లు గౌతంనగర్ ఆర్‌యూబీ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించారు. అధికారులు సమన్వయం చేసుకుని త్వరలో ఆర్‌యూబీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ రవిప్రకాష్, జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు డీఈ సుదర్శన్, ఎలక్ట్రికల్ లైన్‌మెన్ రమేష్, కన్‌స్ట్రక్షన్ డీఈ బాగయ్య, జలమండలి జీఎం సునీల్‌కుమార్, ఏఈ నవీన్, జీహెచ్‌ఎంసీ డీఈ లౌక్య, ఏఈ దివ్యజ్యోతి, టౌన్ ప్లానింగ్ డీపీఎస్ సంగీత, నాయకులు మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లి రైల్వేగేట్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణ ప్రాంతాన్ని గురువారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పాదచారులు, వాహనదారులకు సజావుగా వెళ్లడానికి ఆర్‌యూబీ పూర్తయ్యే వరకు తాత్కాలిక పరిష్కారంగా సెకండరీ అప్రోచ్ రోడ్డును చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ నేతలు, యువజన కాంగ్రెస్ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లి రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణ ప్రాంతాన్ని గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి వివిధ శాఖల



తుర్కపల్లి రైల్వేగేట్ వద్ద ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పించేందుకు ఆర్‌యూబీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుని పనులు ప్రారంభించామన్నారు. రైల్వేగేట్ సమీపంలో మురుగునీరు వచ్చి రైల్వేగేట్ వద్ద ఆగిపోవడంతో దానికి లేఅవుట్ చూపించాలని జలమండలి, రైల్వే అధికారులు సమన్వయం చేసుకుని బాక్స్‌డ్రైన్‌ను ఆర్‌యూబీతో నిర్మించాలన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల స్థలం నుంచి సర్వీస్ రోడ్డు తీసుకుంటున్నామని, దీనికి జిల్లా కలెక్టర్ అనుమతి తెలిపి పరిష్కరించారన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, ఎంతోకాలంగా నెలకొన్న రైల్వేగేట్ సమస్య నుంచి త్వరలో ప్రజలు విముక్తి పొందుతారన్నారు. జలమండలి మేనేజర్ రమేష్, ఎలక్ట్రికల్ ఏఈ రాంప్రసాద్, జీహెచ్‌ఎంసీ ఈఈ శ్రీకాంతి, డీఈ రఘు, ఏఈ రఘు, ప్రాజెక్టు డీఈ అన్వేష్‌రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, నాయకులు జేఏసీ వెంకన్న, అనిల్‌కిషోర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్‌బాబు, మురుగేష్, రాముయాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నాచారంలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలో రూ.30 లక్షలతో పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో నాచారంలో భూగర్భ డ్రైనేజీలు, రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకెళ్లే విధంగా కృషి చేస్తానన్నారు. ఏఈ కీర్తి, వినీత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నేతలు, ఇందిరానగర్, సాయినగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

పదోతరగతి బాలుడి హత్య

కాప్రా: పదోతరగతి బాలుడిని హత్య చేసిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ ప్రాంతానికి చెందిన బాలుడు(16) క్యాటరింగ్ చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఇటీవలే పదోతరగతి పూర్తి చేసుకున్న బాలుడు కుటుంబానికి ఆర్థికంగా తనవంతు సాయం అందించేందుకు కేటరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం బాలుడికి ఓ వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. రాధిక చౌరస్తా సమీపంలో ఉన్న అక్కడికి రావాలని కాల్ కట్ చేశారు. బాలుడు క్యాటరింగ్‌కు సంబంధించిన ఏమైనా అయి ఉండొచ్చని, చౌరస్తా వద్దకు చేరుకున్నాడు. ఇంతలో కొందరు వ్యక్తులు బైక్‌పై వచ్చి బాలుడిపై దాడికి పాల్పడ్డారు. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన సదరు బాలుడిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలుడిని సమీప ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమ వ్యవహారంతోనే బాలుడిపై దాడిచేసి, హత్య చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సీసీరోడ్డు పనుల పరిశీలన

అల్వాల్: అల్వాల్ డివిజన్ చంద్రపురం కాలనీలో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. కాలనీవాసులు రామ్మోహన్‌రెడ్డి, ఏఈ వరుణ్‌దేవ్, నాగరాజు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

అక్రమ నిర్మాణాల కూల్చివేత



చినరాయుని చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ భవన నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

అల్వాల్: అల్వాల్ చినరాయుని చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ భవన నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపించింది. గత కొన్నాళ్లుగా చెరువుకు ఆనుకుని ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న స్థలంలో అక్రమంగా భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ భవన నిర్మాణాల విషయంలో స్థానికంగా హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం తెల్లవారుజామునే హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని జేసీబీ సాయంలో కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మిస్తున్న 3 నిర్మాణాలకు ఇటీవలే నోటీసు సైతం జారీచేసిన అధికారులు కూల్చివేతలు చేశారు. కూల్చివేతల సమయంలో భవన యజమానులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని నిలువరించారు.

రూ.18 లక్షలతో అభివృద్ధి పనులు

రామంతాపూర్ : బాలకృష్ణానగర్ ఎల్లమ్మగుడి లైన్‌లో రూ. 18 లక్షలతో చేపట్టిన నూతన భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. త్వరలోనే 500 మీటర్ల పైపులైన్ పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



బీరప్పగడ్డలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్ అన్నారు. డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ కాలనీలో రూ. 36 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతలో రాజీపడితే సహించేది లేదన్నారు. అభివృద్ధిపనుల్లో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కాంట్రాక్టర్లు పనులను సకాలంలో పూర్తి చేయాలని వివరించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో రూ.72 లక్షలతో నిధులు మంజూరయ్యాయని, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం గ్రీన్‌హిల్స్ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు దంతురి రాజుగౌడ్, బాలరాజుగౌడ్, ఫసుద్దీన్, ఎస్ వీ.కిట్టు, మనోహర్, శ్రీనివాస్, వినేష్, సురేష్, వినిత్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.



మల్లాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



ఉప్పల్ భగాయత్‌లో టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌గుప్తా

ఉప్పల్: ఉప్పల్ భగాయత్‌లో విక్రంత్ బ్యాడ్మింటన్ అకాడమీలో గురువారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసగుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల అనేక రుగ్మతలు మాయమవుతాయని, దీంతో పాటు పనిచేసే చోట మరింత చురుకుగా పనులు చేయగల్గుతారని సూచించారు. ఈ టోర్నమెంట్ జూన్ 5 నుంచి 8వ తేదీ వరకు తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ మెన్ అండ్ ఉమెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందబాబు, కార్యదర్శి శ్రీనివాసరావు, కోచ్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు షురూ

మల్కాజిగిరి: వసంతపురి కాలనీలోని వల్లభ గణపతిదేవాలయం 30వ వార్షిక బ్రహ్మత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు గణపతిపూజ, శతకలశపూజ, గణపతి హోమం, లక్ష కుంకుమార్చన, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



ప్లాస్టిక్‌ను వీడదాం.. పర్యావరణాన్ని కాపాడదాం !

ఘనంగా పర్యావరణ దినోత్సవం

ఉప్పల్/మల్కాజిగిరి జోన్ల పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ప్రజలు తమవంతు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ అధికారులు సూచించారు. పలుచోట్ల మొక్కలు నాటి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. భవిష్యత్ తరాల కోసం ఈరోజే మార్పు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వివరించారు.

– ఉప్పల్/ మల్కాజిగిరి జోన్ల బృందం



శ్రామికనగర్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, నాయకులు



స్వచ్ఛత ర్యాలీలో పాల్గొన్న కమిషనర్ శైలజ



ఏఎస్‌రావునగర్‌లో మొక్కలు నాటిన అధికారులు



ప్లాస్టిక్ మహమ్మారి వేషధారణతో ప్రదర్శన



మొక్కను నాటుతున్న ఎమ్మెల్సీ కొమరయ్య



రామంతాపూర్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం



జూట్ బ్యాగ్‌లు పంపిణీ చేసిన ఏఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ మంజుల



వినాయక్‌నగర్‌లో మొక్కలు నాటుతున్న బీజేపీ నేతలు



పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



జటాయు పార్కులో మొక్కలు నాటుతున్న ఫారెస్ట్ అధికారులు



మార్కండేయనగర్‌లో మొక్కలు నాటుతున్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్